

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 30 జులై 2025

పేజీలు 8




## ఒంటిమిట్టలో కూటమి జెండా ఎగరడం ఖాయం

-కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దాం,,,

-సుపరిపాలన ఒంటిమిట్టలో కూటమి అభ్యర్థిని గెలిపిస్తుంది

-ప్రతి కార్యకర్త ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి,,,

-మాటలతో పని కాదు చేతలతోనే విజయం సాధ్యం,,,


-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** కడప జిల్లా, రాజంపేట అసెంబ్లీ పరిధిలోని ఒంటిమిట్ట మండలంలో జరగనున్న జడ్పీటిసి ఉప ఎన్నికల్లో కూటమి జెండా ఎగడం ఖాయమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ హన్ రాజు తెలియజేశారు. మంగళవారం ఒంటిమిట్టలో ఉప ఎన్నిక సందర్భంగా టిడిపి శ్రేణులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని

మిగతా 2లో



# సఫలమైతే ఓకే.. విఫలమైతే పైకే..




- ◆ మమ్మల్ని ఎవరు రా ఆపేది! ◆ అర్హత మించి వైద్యం చేస్తాం,
- ◆ అధికారులకు మేత వేస్తాం,,, ◆ ఎంబీబీఎస్‌లకు మించి వైద్యం చేస్తాం,,,
- ◆ ఉన్నతాధికారులంతా మావాళ్లే,,, ◆ ఫిర్యాదులు చేసిన డోంట్ కేర్,,,
- ◆ ఆర్ఎంపీల ఇష్టారాజ్యం,,, ◆ అధికారుల నిర్లక్ష్యం,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రస్తుత యుగంలో ఇంటర్నెట్ ఎంతలా ఉపయోగపడుతుందంటే చాలామందికి ఓనామాలు రాకపోయినా ఇంటర్నెట్ సహాయంతో ఏకంగా ఏ రోగానికి ఏ మందు ఇవ్వాలో చేస్తూ ఎంబిబిఎస్ చదవకుండానే డాక్టర్లుగా చాలామంది అవుతున్నారు. అయితే ఆర్ఎంపీ లుగా పనిచేస్తున్న వారు నిర్వహిస్తున్న ఆసుపత్రిలలో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించుకుంటూ, ప్రథమ చికిత్సకు బదులు అంతిమ చికిత్సను కూడా జోరుగా కొనసాగిస్తున్నారు. ఆపరేషన్లు చేయడం, రోగులకు సంబంధించిన ఏ రోగానికైనా మందులు ఇవ్వడం, ఒకవేళ వీరు చేసే వైద్యం సఫలమైతే ఓకే లేకుంటే ఏదో ఒకటి చెప్పి ఇతర ప్రాంతాలకు వెళ్లాలని వీరికి కమిషన్ వచ్చే హాస్పిటల్ పంపించడం వీరి పని. గ్రామీణ ప్రజలకు వైద్యంపై అవగాహన లేకపోవడమో లేక పెద్ద ఆస్పత్రికి వెళ్తే భారీగా ఖర్చువుతుందన్న భయము తెలియదు

మిగతా 2లో

వారి దగ్గరికి వెళ్లారంటే సఫలమైతే ఓకే, విఫలమైతే పైకే అనే విధంగా ఆర్ఎంపీలు ఇష్టారాజ్యంగా వైద్యం కొనసాగిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయవలసిన ఆర్ఎంపీలో ప్రథమ చికిత్స తో పాటు అంతిమ చికిత్స వరకు అన్ని వైద్యాలు చేస్తూ, అన్ని మందులు వాడుతూ ఎంబిబిఎస్ లను మించి హాస్పిటల్స్ ను నడుపుతున్నారు. కొందరు ఆర్ఎంపీలు తమ పరిధి మేరకు వ్యవహరిస్తున్న మెజారిటీ ఆర్ఎంపీలు తమ ఆర్ఎంపీలను కాదు మోర్ దెన్ ఎంబిబిఎస్ అంటూ బిల్డప్పులు కొడుతూ అమాయకులను వైద్యం పేరుతో దోచుకు తింటున్నారు. మరి అధికారులు ఏం చేస్తున్నారు అంటే ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారి వివరాలు ఆర్ఎంపీలు అందిస్తూ కొందరు మీసేస్తున్నారు చేస్తున్నారు.

## మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం

-దుబారా కంటే సేవే ముఖ్యం,,,

-ప్రతి ఇంటికి సంక్షేమం,,

-సుపరిపాలన తొలి అడుగులో చమర్తి

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని,దుబారా కంటే ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు తెలియజేశారు. మంగళవారం సిద్ధవటం మండలం మాధవరం పంచాయతీ మహబూబ్ నగర్‌లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ

మిగతా 2లో








## సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరంలాంటిది

**-రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందు సియం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధికింద మంజూరైన పెనగలూరు మండలంకు చెందిన వెంకటేష్ మృతి చెందగా వారి సతీమణి ఆదిలక్ష్మీకి రూ. 3,11,435 చెక్కును లబ్ధిదారికి అందజేశారు. యల్లటూరు శ్రీనివాసరాజు ప్రజలకోసం పనిచేసే నాయకుడని లబ్ధిదారులు కొనియాడారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనగలూరు జనసేన నాయకులు కానాల సుబ్బు రాయల్, జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు ,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ ,కడిమెళ్ళ శ్రీనివాసరాజు,శివశంకర్ రాజు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి బిజెపి సమాయత్తం

**-పోతు గుంట రమేష్ నాయుడు**



**రాజంపేట,మేజర్ న్యూస్:** నంద్యాలలోని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారి రాష్ట్ర పర్యటనలో భాగంగా రెండవ రోజు నంద్యాలలో ఒక భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సౌజన్య ఫంక్షన్ హాల్ లో నంద్యాల జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ రాయలసీమ జోనల్ ఇన్చార్జి బిట్రా వెంకట శివ నారాయణ , ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ విక్షిత్ భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ గారు పనిచేస్తున్న సందర్భంలో ప్రతి కార్యకర్త కూడా దానికి సారథ్యం వహించే విధంగా కార్యకర్తలను కార్యవర్గలుగా ముందుకు సాగిస్తూ ప్రతి గడపకు బిజెపిని తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకునే దానికి పార్టీ నాయకులు కార్యకర్తలు తయారుగా ఉండాలని వారు సూచించారు కార్యక్రమంలో పెద్ద ఎత్తున కోలాటాలు గుర్రాల స్వారి వంటల సఫారీ తో పెద్ద ఎత్తున ర్యాలీ అనంతరం సభ పెద్ద ఎత్తున జరిగినది ఈ కార్యక్రమంలో వేలాదిగా స్వచ్ఛందంగా కార్యకర్తలు తరలివచ్చారు.

## ఒంటిమిట్టలో కూటమి జెండా ఎగరడం ఖాయం

**(మొదటి పేజీ తరువాయి)**కుట్రలు పన్నినా, ఎవరు ఎంత డబ్బు వెదజల్లినా, ఎంత అడ్డదారులు తొక్కిన ఒంటిమిట్టలో ఎగిరేది కూటమి ఆధ్వర్యంలోని జెండా నేనని ఆయన తెలియజేశారు. సమిష్టిగా పనిచేసి ఒంటిమిట్ట మండల జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఘన విజయాన్ని అందిద్దామని, ప్రతి నాయకుడు, కార్యకర్త ఉప ఎన్నిక ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఘనవిజయం కట్టబెట్టి చంద్రబాబునాయుడు కి, లోకేష్ కి కానుకగా అందించాలని, ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో మనం చేసిన మంచిని వివరిస్తూ ప్రజలు పోలింగ్ బూత్‌కి వచ్చి మన అభ్యర్థికి ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిష్టాత్మకంగా తీసుకొని మాటలు కాకుండా చేతల్లో మన సత్తా చూపించినప్పుడే విజయం సాధించగలుగుతామని ఆయన తెలియజేశారు. ప్రతి గ్రామంలో ప్రతి నాయకునికి తన సత్తా నిరూపించుకునే అవకాశం వచ్చిందని, రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తే ఎలాంటి ఫలితం వస్తుందో ఈ ఒంటిమిట్ట ఉప ఎన్నిక ద్వారా నిరూపించాలని, అధిష్టానంతో పాటు తామంతా ప్రతి నాయకునికి కార్యకర్తకి అండగా ఉంటామని, మంచి అభ్యర్థిని అధిష్టానమే నిర్ణయిస్తుందని, అధిష్టాన నిర్ణయం ప్రకారం అభ్యర్థి ఎవరైనా విజయానికి ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, అలాగే నామినేషన్ దగ్గర నుండి ఫలితం వెలువడే వరకు ప్రతి నాయకుడు కార్యకర్త అప్రమత్తంగా ఉంటూ ఓటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని, మనం అధిష్టానానికి ఈ గెలుపును కానుకగా ఇస్తే మన నియోజకవర్గానికి, మండలానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చే అవకాశం ఉందని, అభివృద్ధి కూడా పెద్ద ఎత్తున జరుగుతుందని, కావున మన ప్రాంత అభివృద్ధి కోసం ఈ గెలుపు ఎంతో ముఖ్యమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం





**(మొదటి పేజీ తరువాయి)**సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబారా కంటే ప్రజా సేవే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని,ఇప్పటికే అనేక పథకాలు లబ్ధిదారులకు అందిస్తూ ప్రతి ఇంటికి సంక్షేమం అందించేలా చర్యలు తీసుకుంటుందని,భవిష్యత్తులో రాష్ట్రం దేశం లో ప్రథమ స్థానం లో నిలువుతూ ప్రజా సేవే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మండల క్లస్టర్ ఇంచార్జి, దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసు నాయుడు, ఎక్స్ ఎంపీపీ, నరసింహారెడ్డి, నియోజవర్గం మైనార్టీ నాయకులు, డాక్టర్ వీరభద్రుడు, టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు సామా శ్రీనివాసులు, మాజీ కన్వీనర్, మామిడి సుబ్బారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు, ఎక్స సర్పంచ్, సుబ్బారెడ్డి, బొడిచర్ల శ్రీనివాసులు, పుత్త విజయ్, ప్రసాద్ నాయుడు, హరి ప్రసాద్, శేఖర్ రెడ్డి, సుబ్బయ్య, రమణ యాదవ్, కృష్ణ యాదవ్, పాలకొండ యాదవ్, మహేశ్వర్ రెడ్డి, చెన్నకేశవులు, ఓబుల్ రెడ్డి, మురళి రాయల్, సాదా వెంకటేష్, రామకృష్ణ, నరసింహులుకమాల్ బీ, రహమతున్, మౌలాలి, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సఫలమైతే ఓకే,, విఫలమైతే పైకే,,

**(మొదటి పేజీ తరువాయి)** కానీ చాలామంది ఆర్.ఎం.పి లని ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం ఎంబిబిఎస్ డాక్టర్ల కంటే అన్నమయ్య జిల్లాలో ఆర్ఎంపీ డాక్టర్లే అధికంగా కనిపిస్తున్నారు. మరి నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వైద్యశాలలు ఏర్పాటు చేసి అన్ని వైద్య సేవలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీల బాగోతం అధికారులకు తెలియదా అంటే అన్ని విషయాలు వైద్య శాఖ ఉన్నతాధికారులకు తెలుసని అయితే చర్యలు తీసుకుంటే ఏమొస్తది, ఊరుకుంటే అటు వైద్యం పేరుతో ఆర్ఎంపీలు బాగుపడతారు ఆర్ఎంపీల పేరుతో అనుభవిస్తామని కొందరు అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

**హౌస్ ఫుల్ కలెక్షన్స్,,,**

హౌస్ ఫుల్ కలెక్షన్ అంటే ఇదేదో సినిమా విషయంలో కాదు. రాజం పేట, రాయచోటి, మదనపల్లి, తంబళ్లపల్లి, ఒంటిమిట్ట, పీలేరు, ఇలా ఒకటేమిటి నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండల కేంద్రాలు, గ్రామాలలో కూడా ఆర్ఎంపీలు పుట్టగొడుగుల వెలసి వైద్యం పేరుతో ప్రజలను లూటీ చేస్తున్నారు. ఒంటిమిట్ట లాంటి ప్రాంతంలో అయితే ఒక ఆర్.ఎం.పి కలెక్షన్ చూస్తుంటే నగరాలలో ఉండే ఒక పెద్ద హాస్పిటల్ కూడా పనికిరాదు అని ఎంతలా ఆయన హంగామా ఉంటుంది. అలాగే రాజంపేట ప్రాంతంలో ఆర్ఎంపీలు ఏకంగా డాక్టర్ అని వేసుకుంటూ దర్జాగా పని కొనసాగిస్తున్నారు. రోజుకు వేల రూపాయలు సంపాదిస్తూ నిబంధనల మేర నడుస్తున్న హాస్పిటల్ కి మించి నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల అధికారుల రాజీ వైఖరి అనేకమంది ప్రాణాల మీదకు వస్తుంది. ప్రస్తుతం ఆర్ఎంపీలకు సంబంధించి విధివిధానాలు ఏమీ లేకపోవడం, వారిపై ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో దొరికిన కాడికి దోచుకుంటూ కొందరు ఆర్ఎంపీలు ఏకంగా తమ ఆసుపత్రుల వద్ద రక్త పరీక్షలు, మెడికల్ షాపులు సొంతంగా నిర్వహించుకుంటూ లక్షాధికారులు అవుతున్నారు. మరి అరకొర పరిజ్ఞానంతో ప్రథమ చికిత్స చేయాల్సినవారు పెద్ద చికిత్సలే చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరి అడ్డుకోవాల్సిన వారు నిద్రావస్థలో ఉండడం తీవ్ర బాధాకరం. ఇప్పటికే అనేకమంది ప్రజలు మొదట ఆర్ఎంపీలను ఆశ్రయించడం, విఫలమైతే పెద్ద ఆసుపత్రుల లో వైద్యం కోసం వెళ్లి ఉన్నదంతా ఊడ్చిపెట్టినా తిరిగిరాని లోకాలకు వెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మరి ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆర్ఎంపీలకు సంబంధించి విధివిధానాలను కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు మంచి జరుగుతుందని పలువురు తెలియజేస్తున్నారు.

## కేంద్రం మార్గదర్శకాలకు తూట్లు పొడుస్తున్న ఉపాధి సిబ్బంది

**కలికిరి మేజర్ న్యూస్ :**కేంద్రం అమలుపరిచిన మార్గదర్శకాలకు ఉపాధి హామీ సిబ్బంది తూట్లు పోడుస్తున్నారని సమాచార హక్కు చట్టం పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడు మద్దిరాల మల్లికార్జున అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగే పనులలో అవినీతి, అక్రమాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు రూపొందించి వాటిని అమలు చేయాలని ఆదేశాలున్నా, పనులు వద్ద రెండు పూటలా ఫోటోలు తీసి, ఆ ఫోటోలను గ్రామపంచాయతీ కార్యదర్శి తనిఖీ చేసి, తదుపరి ఎంపిడిఓ కు రిపోర్ట్ సమర్పించి, ఆ మండల పరిధిలోని ఫోటోలలో 20శాతం పరిశీలించి జిల్లా అధికారులకు సమర్పించాలన్నారు. వీటిలో ఎలాంటి అవకతవకలు జరిగిన సదరు పంచాయతీ కార్యదర్శి, మండల ప్రజాపరిషత్ అధికారి పైన కఠిన చర్యలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం సూచించిందని, వాటిని తుంగలో తొక్కి, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలలోని లొసుగులను తెలుసుకున్న అధికారులు, ఎన్.ఎం. ఎం. ఎస్. యాప్ లోకి రాని పనులు, రెండు పూటలా ఫోటోలు తీయని పనులు, కందకాలు, ఫారం ఫాండ్స్ మొదలగు మిగిలిన ఇతరత్రా పనులు, ముందు చేసిన పాత పనులకే కొత్తగా 'నగిషీ ' చేస్తూ ఉపాధి సిబ్బంది అందిన కాడికి అందినంత దోచుకుంటున్నట్లు ఆరోపించారు. ఉపాధి నియమాలను తుంగలోతొక్కి అధికంగా యంత్రాలతో చేస్తున్న పనులను అనేక వార్త దినపత్రికలలో వార్తలు ప్రచురితం కాబడిన జిల్లాస్థాయి అధికారులు పట్టించుకో నందున, యంత్రాల సహాయంతో నిర్భయంగా పట్టపగలే యుథేచ్ఛగా పనులు చేస్తూ, జేబులు నింపుకుంటున్నారన్నారు. అడిగే వారు లేరని, వారు ఆడిందే ఆట,పాడిందే పాట అనే రీతిలో వ్యవహరిస్తూ, ప్రజా, ప్రభుత్వ ధనానికి గండి కొడుతున్నారన్నారు. గతంలో జరిగిన 18 వ సామాజిక తనిఖీ బృందం వారికి అనేక విధాలుగా వివిధ రకాల దినపత్రికలలో ప్రకటనలతో, విన్నపాల ద్వారా నిబంధనల ప్రకారం, అవినీతి జరిగిన పనులలో నిజాయితీగా తనిఖీ చేయాలన్నారు.

# వరదరాజుల స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం

### ఐదు రోజులపాటు మహా కుంభాభిషేకం మహోత్సవాలు - యువకుల శ్రమ దాతల సహకారం ఫలితం స్వామి వారి కైంకర్యాలు





**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ఎంతో చరిత్ర కలిగిన మట్లి రాజుల పాలనలో పాలనలో నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజుల స్వామి, ఆలయం గబ్బిలాలతో మూతపడి కైకర్యాలు జరగక శిథిలావస్థకు చేరుకున్న ఆ ఆలయానికి విముక్తి కి ఆ గ్రామంలోని యువత నడుం బిగించారు. ఇదంతా తెలుసుకున్న ఎండోమెంట్ అధికారులు కూడా కదిలారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ తాజాగా ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి ఆయనతోపాటు ఎండోమెంట్ అధికారులు విశ్వనాథ్ కొండారెడ్డి పాల్గొన్నారు. స్థానికంగా తోటా సునీల్ చంద్రమోహన్ రాజు లాంటివారు అధికారులకు ఆ గుడి వైభవాన్ని వివరించే ప్రయత్నం చేశారు. ఈనెల శ్రావణ మాసంలో 27 నుండి 31 వరకు వరదరాజుల స్వామి విగ్రహ ప్రతిష్టపై పాత చిట్వేలి గ్రామస్తులు చాలా అంకితభావంతో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ ఈ ఆలయాన్ని విశిష్టతను మనసులో పెట్టుకొని ఆయన ప్రజలతో మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని పొదిలించడమే దేవాదాయ శాఖ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆలయాన్ని పునర్దించాలని ఆయన వివరించారు. పురాతన ఆలయం రాజగోపురంపై విగ్రహాలు పాడైపోయాయని వాటిని పునర్వదించి వరదరాజుల స్వామి ఆలయానికి పూర్వ వైభవం తేవడానికి తన వంతు కృషి చేస్తానని సీనియర్ దేవాదాయ శాఖ అధికారి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. చిట్వేలి మండలంలోని పాత చిట్వేలి లో ఉన్న వరదరాజుల స్వామి ఆలయం శతాబ్దాల చరిత్రను సొంతం చేసుకున్న ప్రాచీన దేవాలయం మట్టి రాజుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి దాదాపు 500 నుండి 600 సంవత్సరాలు చరిత్ర ను సొంతం చేస్తుందన్న ఓ ప్రాచీన దేవాలయం మట్టి రాజుల కాలంలో నిర్మించబడిన ఆలయానికి దాదాపు ఎంతో శిలా సంపద చూడ చక్కని విషయాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఈ క్రమంలో శిథిలావస్థకు చేరిన పవిత్ర క్షేత్రానికి తాజాగా గ్రామస్తులు సార్వత్రిక సహకారంతో నూతన జీవం లభించింది. గ్రామస్తుల సార్వత్రిక సహకారంతో నూతన జీవం పోసు కోవడంతో పాటు అద్భుతమైన సాంస్కృతిక ఆధ్యాత్మిక నమ్మకం ఆలయ నిర్మాణంలో వారు భాగస్వామ్యులు అవ్వడం చానా ఆనందదాయకమన్నారు. ఎన్ని ప్రశంసలకు కారణం ఆ గ్రామంలోని యువత నడుం బిగించడంలోనే ఉంది ఎన్నో ఒడిదుడుకులు ఎంతోమంది చేత మాటలు పడ్డ వెనకడుగు వేయక ఆలయ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి వారి వంతు కృషి చేస్తూ వారి పని దినచర్యగా కూలీనాలీ చేసుకుంటూ కూడా వారి కూలి పనిలో మిగిలిన ధనాన్ని కూడా వెచ్చించి ఆలయం పూర్వ వైభవానికి ఎంతో దోహద´పడ్డారని ఆ నిర్మాణం చూసిన భక్తజనం ముక్తకంఠంతో అంటున్నారు. ఐదు రోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవానికి విచ్చేస్తున్న భక్తులకు ఆయనకృతజ్ఞతలు తెలియజేశారు. రంగ రంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వరదరాజుల స్వామి ఆలయంలో 31వ తేదీ కళ్యాణ మహోత్సవం ప్రాణ ప్రతిష్ట కలసోద్వాసన పూర్ణాహుతి వంటి జ్వాలా దర్శనం దేను దర్శనం కోస్మాండబలి ఆలయ బలిహారం సర్వదర్శనం మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు పెద్దలు ఆలయ నిర్వాహకులు దాతలు తెలియజేశారు. ఉదయం 11:30 నిమిషాలకు శాంతి కల్యాణం అనంతరం అన్నమయ్యసంకీర్తనలురాత్రికిగ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పాత చిట్వేలి లో పూర్వ వైభవాన్ని గ్రామ ప్రజలు చూస్తూ ఆలయాన్ని చూడముచ్చటగా విద్యుత్ అలంకారాలతో అలంకరించారు. ఆలయ ప్రహరి గోడ నలుమూలల ఆ గ్రామంలో వీధులలో విద్యుత్ కాంతులు విరజల్లాయి. ప్రజల్లో భగవంతుడు ప్రజలకు ఇచ్చిన కృపాకటాక్షాన్ని ప్రజలు తిరిగి భగవంతుడు కు ఆయన సేవకు ప్రజలు సేవలందిస్తున్నారన్న భావనతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కూడా ఆ గ్రామంలోని ప్రజలు తెలియ జేశారు. నిత్యం అన్నదాన కార్యక్రమాలతో ఆలయం భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాలతో విరాజల్లుతుంది భక్తుల సందడితో పూర్వ వైభవం వరదరాజుల స్వామి ఆలయంలో ఏర్పడింది.



## పార్టీకి కార్యకర్తలే అండ : టిడిపి నాయకుడు ఆకే పాటి ప్రతాప రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలు అందరికీ నమస్కారం కార్యకర్త అంటే ఒక మిస్సైల్, కార్యకర్త అంటే ఒక లెజెండ్, కార్యకర్త అంటే ఒక నెట్వర్క్ ,నెట్వర్క్ లేకపోతే లీడర్ గా ఎదగలేము అందుకే కార్యకర్తను గౌరవిద్దాం నాయకుడిగా ఎదుగుదాం నాయకుడి మాటే కార్యకర్త బాట మనం ఎదిగేటప్పుడు పదిమందిని పైకి తీసుకుని పోవాలి ఎందుకంటే ఒకవేళ మనం పడిపోతే ఆ పదిమంది మనలను కాపాడుతారు. ఒక నాయకుడు ఎదుగుతున్నాడు అంటే కార్యకర్త కృషి ప్రతి కార్యకర్త ప్రజల అభిమానం సంపాదించాలి, నాయకుడి మాటకు ఎప్పుడు కట్టుబడి ఉండాలి నాయకుడు చుట్టూ తిరుగుతూ భజన చేసేవాడు నిజమైన కార్యకర్త కాదు ,క్షేత్రస్థాయిలో ప్రజల



మనోభావాలను తెలుసుకొని పరిష్కరించి ప్రజల మనలను గెలుచుకోవాలి పిచ్చి పనులు చేసే వాడికి తోడు కావాలి కానీ దమ్మున్న కార్యకర్త ఎప్పుడు ప్రజలతో మమేకమై వారి మన్ననలను పొందుతూ ఉంటాడు ఉదాహరణకు నోరు చిన్నది చెవులు పెద్దవిగా ఉంటాయి దానికి కారణం సందర్భం వస్తే మాట్లాడాలి కానీ అందరూ చెప్పేది వినాలి వినిన తరువాత నిర్ణయం తీసుకోవాలి కండ్లు చిన్నవిగా ఉంటాయి కానీ తల పెద్దదిగా ఉంటుంది ఎందుకంటే తల ఒక సూపర్ కంప్యూటర్ పన్నీరు చేతితో పట్టుకొని ఎవరైనా మంచి పని చేస్తే వారిని ప్రశంసించాలి ఎంత పెద్ద నాయకుడికైనా విమర్శలు ఉంటాయి ఎందుకంటే ఎదిగే వారికే విమర్శలు ఎక్కువ అవి పట్టించుకోకుండా ముందుకు పోతూ ఉండాలి నాయకుడు కార్యకర్తను నాయకుడుగా చేస్తే ఒక మహా నాయకుడిగా ఎదుగుతాడు కాయలు ఉన్న చెట్టుకి రాళ్ల దెబ్బలు అలాగే ఎదిగే నాయకుడికి విమర్శలు ఎక్కువ అవి ఏమి పట్టించుకోకుండా ముందుకు సాగిపోతూ ఉండాలి నాయకుడు మాటే కార్యకర్త బాట టిడిపి నాయకుడు ఆకేపాటి ప్రతాపరెడ్డి నాగవరం.

## నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవు

### - వాహనదారులకు డి.ఎస్.పి మహేంద్ర హెచ్చరిక




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని వాహనదారులకు డి.ఎస్.పి మహేంద్ర హెచ్చరిస్తున్నారు. డి.ఎస్.పి మహేంద్ర ఆదేశాలమేరకు బి.కొత్తకోట జ్యోతి చౌక్ నందు రోడ్డుకు అడ్డంగా నిలిపిన ద్విచక్రవాహనాలకు పోలీసులు జరిమానా విధించారు.ఇందులో భాగంగా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ జీవన్ గంగాధర్నాథ్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనాలను నగర పంచాయతీ వారు కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేయాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు వాహనదారులు,ప్రజలు,దుకాణదారుల సహకారం ఎంతో అవసరమన్నారు.



## లులు కంపెనీకి భూములు కట్టబెట్టే జీవో 137ను రద్దు చేయాలి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విశాఖలో 13.83 ఎకరాలు ప్రభుత్వ భూములను, విజయ వాడలో 4.15 ఎకరాల ఆర్టీసీ భూములను బహుళజాతి సంస్థ లులుకి కట్టబెడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 137 జీవోను తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా సమితి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లులును ప్రోత్సహించడమంటే వేలాది మంది చిన్న వ్యాపారులను,లక్షలాది మంది ఉపాధిని దెబ్బకొట్టడ మేనన్నారు.ఆర్టీసీ,ప్రభుత్వ రంగ ఆస్తులను కాపాడవలసిన ప్రభుత్వమే వాటిని నాశనం చేయటం తగదన్నారు.ఆర్టీసీకి చెందిన విలువైన భూములను విజయవాడలోనూ అలాగే విశాఖలోని ప్రభుత్వ భూములను లులు మాల్ కోసం కేటాయించడం సరికాదని ఆరోపించారు. నామ మాత్రపు లీజుతో 99 సంవత్సరాల పాటు లీజుకివ్వటం అంటే ఆ విలువైన భూములను ఆయా సంస్థలకు ఉచితంగా కట్టబెట్టడమేనని విమర్శించారు.ఇప్పటికే చిన్న,మధ్యతరగతి వ్యాపారులు సంక్షోభంలో ఉన్నారన్నారు.రిటైల్ వర్తక రంగంలోకి బడా కంపెనీల ప్రవేశంతో చిన్న,మధ్యతరగతి వ్యాపార రంగం ఇప్పటికే దెబ్బతిందని,లులు వంటి అంతర్జాతీయ కంపెనీలతో పూర్తిగా నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.బడా కంపెనీలకు రాయితీలు ఇస్తున్న పాలకులు,చిన్న,మధ్యతరగతి వ్యాపారులపై పన్నులు పెంచి వేధిస్తున్నారని, ఫలితంగా అనేక వ్యాపార సంస్థలు మూతపడి ఉపాధి దెబ్బతింటోందన్నారు.ఈ తరుణంలో చిన్న,మధ్యతరగతి వ్యాపారులను దెబ్బతీసే రీతిలో లులు మాల్ కు కారు చౌకగా భూములు పందేరం చేయడం గర్హనీయమన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వంపునరాలోచనచేసి,జీవోనిరద్దుచేసి ప్రభుత్వ,



ఆర్టీసీ స్థలాలను కాపాడాలని తద్వారా చిన్న,మధ్య తరగతివ్యాపారులనురక్షించాలని కోరారు. కూటమి ప్రభుత్వం బస్సు సేవలను మహిళలకు ఉచితం చేస్తామంటూ ప్రచారాలు చేస్తూనే, మరోవైపు ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ దోపిడీకి అడ్డాగా వదలడం ద్వంద్వ ధోరణి అన్నారు.ఇది కార్మికులకే కాకుండా ప్రజలకూ తీవ్రంగా నష్టకరమన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



– స్వచ్ఛందంగా ముందుకొచ్చిన విద్యార్థులు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి రమణారెడ్డి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని స్వచ్ఛంధంగా వారి ఆరోగ్యాన్ని పరీక్షించుకొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని,గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు.అదేవిధంగా విశ్వం విద్యాసంస్థల మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు మరియు దీర్ఘకాలిక రోగులకు రక్తం చాలా అవసరమని రక్తదానం చేయడం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి జరుగుతుందని తద్వారా ఆరోగ్యం బాగుంటుందని విద్యార్థులకుతెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు,విభాగాధిపతి హర్షద్ అలీ పద్మసాధనఫౌండేషన్‌గ్రూప్ఆఫ్‌వాలంటీర్స్ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఘనంగా ఏక్ పేడ్ మాకే నాం - అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం



**పీలేరు మేజర్ న్యూస్ :** వివిఎస్ఎన్ సిద్ధార్థ టెక్నో స్కూల్ ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకుఏక్ పేడ్ మాకే నాం – అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం వివిఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీమతి వి. మాధవి అధ్యక్షతన,పీలేరు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డా.పొత్తూరి శ్రీకాంత్ పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భారత 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు కుమార్తె,స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీమతి దీప వెంకట్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని, ప్రతి విద్యార్థి బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ నఫీస్ కలిసి శ్రీ ఎన్.టి. రామారావు రాజకీయ జీవిత చరిత్ర –మావెరిక్‌మెస్సీయ–ఏపొలిటికల్‌బయోగ్రఫీ ఆఫ్ ఎన్.టి. రామారావు అనే ఆంగ్ల పుస్తకాన్ని అందజేయడం జరిగింది.ఈ గ్రంథాన్ని సీనియర్ జర్నలిస్ట్ శ్రీ కందుల రమేష్ రచించగా,దీనిని మాన్య శ్రీ వెంకయ్య నాయుడు2021లోహైదరాబాద్‌లోఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ఎన్‌సిద్ధార్థపాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు



**కలకడ ,మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో మండల స్పెషల్ ఆఫీసర్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,తాసిల్దార్, డిప్యూటీఎంపీడీవో మండల స్థాయి అధికారులు ఏపీవో మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అనేది భారతదేశంలోని పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే ఒక చట్టమని దీని ద్వారా పౌరులు ప్రభుత్వ కార్యాలయం నుండి సంబంధించిన అవసరమైన సమాచారాన్ని అభ్యర్థించవచ్చుని పొందవచ్చని, ఈ చట్టం జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి మరియు అవినీతిని తగ్గించడానికి ఉద్దేశించబడిందని తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ సమాచార చట్టం 2005 అనేది పౌరులకు వారికి అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కు ఉందని, ఇది ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంపొందించుతుందని ఈ చట్టం ప్రభుత్వ అధికారులను వారి చర్యలకు జవాబుదారీగా చేస్తుందని ప్రభుత్వ నిర్ణయాల ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయం నుండి అవసరమైన సమాచారాన్ని పొందడానికి ముందుగా దరఖాస్తు చేసుకోవాలని మీ పేరు చిరునామా మీరు కోరుకుంటున్న సమాచారం ఇతర అవసరమైన వివరాలను అందులో పొందుపరచాలని అభ్యర్థించిన సమాచారం కోసం నిర్ణీత రుసుం చెల్లించి దరఖాస్తుకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయానికి సమర్పించాలని సాధారణంగా 30 రోజుల్లోపు సమాచారాన్ని పొందవచ్చు అని తెలియజేశారు.

# క్రిస్టియన్ మైనారిటీల ఆత్మీయ సమావేశానికి హాజరుకండి

– ఎమ్మెల్యే జహాకి గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ ఆహ్వానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** త్వరలో మదనపల్లి పట్టణంలో నిర్వహించి తలపెట్టిన క్రిస్టియన్ మైనారిటీల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాహిహాన్ బాషాని గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆహ్వానించారు.గ్లోరీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బోనాసి జాన్ బాబు,పాస్టర్ పౌలు,పాస్టర్ దివాకర్,పాస్టర్ దేవమణి తదితరులు ఎమ్మెల్యేని ఆయన నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఇటీవల అసెంబ్లీ మైనార్టీ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన నేపథ్యంలో శాలువా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి,ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే జహా నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా మైనార్టీల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ఆయన సమర్థత,పనితీరును గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ మైనార్టీ కమిటీ సభ్యుడిగా నియమించడం శుభపరిణామ మన్నారు. మున్ముందు షాజహాన్ బాషా సారథ్యంలో మైనార్టీలు మరింత అభివృద్ధి సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మదనపల్లి నియోజకవర్గం పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపాల్యం గ్రామంలో మంగళవారం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డికి ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జయచంద్ర రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమపనులనుప్రజలకుకరపత్రాలు ద్వారా వివరించారు. ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్ సర్వీస్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈసందర్భంగా మహిళలు ఆయనకుపరిపాలనబాగుందని ప్రతి అభివృద్ధిపథకంమాకుసకాలంలో అందుతుందని చెప్పడంతో హర్షద్వానాలు మిన్ను ముట్టాయి. తంబళ్లపల్లె అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తాననిప్రజలుకూటమిప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట ఎర్రగుడి సురేష్, కె.వి రమణ, గుత్తికొండ త్యాగరాజు, మస్తాన్ రెడ్డి, భాస్కర్ నాయుడు, శంకర్ రెడ్డి,రవిచంద్ర,కేశవరెడ్డి,శంకర పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరం సీఎం సహాయ నిధి

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం చెందినపలువురుఅనారోగ్యానికిగుర వడంతో వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ నుండినారాచంద్రబాబునాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చినప్రకారంతంబళ్లపల్లె నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం రిలీఫ్ 4 చెక్కులు 9,83,700 లక్షలు రూపాయలు ఆసుపత్రిఖర్చులకోసంముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారని తెలి పారు. నియోజకవర్గంలోని గుత్తికొం దత్యాగరాజు, నరసిం హారెడ్డి,భాస్కర్ నాయు డు, కె.వి రమణ, తులసీదర్ నాయుడు, విశ్వనాథ్ రెడ్డి, చంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు వెళ్లే ఆడపిల్లలను ఏడిపిస్తే తాటతీస్తా

ఎస్సై రవీంద్రబాబు

**లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్ :** పాఠశాలలకు వెళ్లే ఆడపిల్లలను కొంతమంది ఆకతాయిలు ఏడిపిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకొని తాటతీస్తామని ఎస్ఐ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 9, 10 , ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ , జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ల వద్దకు వెళ్లి ఆడపిల్లలను కొంతమంది ఆకతాయిలు ఏడిపిస్తున్నారని అలాంటివారిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు . రవీంద్ర నగర్ , మర్రిచెట్టు వద్ద కొంతమంది ఆకతాయిలు ద్విచక్ర వాహనంలో వచ్చి ఆడపిల్లలను ఏడిపిస్తున్నారని వారి సమాచారం పోలీసులకు అందిస్తే వెంటనే వారిని అదుపులో తీసుకొని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఆడపిల్లలుచదువుకోవాలని ఆయన ఆడపిల్లలకు ధైర్యాన్ని నింపారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఇలాంటి ఆకతాయిలకు భయపడి పాఠశాలను మానుకోవద్దని ఆడపిల్లలతో హితవు పలికారు.



సూర్య
www.suryaa.com


# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

– మహిళలు చిన్న పిల్లల భద్రతకు శక్తి టీం – రోడ్డు భద్రత నియమాలు పాటించాలి – అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, వారిని చైతన్యపర్చి, మాదక ద్రవ్యాలపై పోరాటం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పిలుపు నిచ్చారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం నాడు రాయచోటి పట్టణంలోని శ్రీ సాయిశుభ కళ్యాణ మండపంలో దాదాపు 650 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నియంత్రించే విధంగా చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి వ్యాపారాలు సాగిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు చేపడుతున్నామని, మాదక ద్రవ్యాల అలవాటుకు యువత దూరంగా ఉండాలని, బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను కోరారు. యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా, వాటికి అలవాటు పడిన వారిని మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వ్యసనాలకు బానిసలైతే కుటుంబ సభ్యులకు భారంగా మిగులుతామన్నారు. ప్రతీ ఒక్కరు మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. తోటి స్నేహితుల ఒత్తిడి, ప్రోత్సాహాలకు లొంగిపోకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. సమాజంలో యువత పాత్ర క్రియాశీలకమైన దన్నారు. కళాశాలల్లో చేరిన తరువాత యువతపై తల్లిదండ్రుల ప్రత్యక్ష పర్యవేక్షణ కొరవడు తుందని కొత్తగా ఏర్పడిన స్నేహితులు, పరిచయాలతో యువతను ప్రక్క దారి పట్టించే అవకాశం ఉంటుందన్నారు. డ్రగ్స్ సరదాగా తీసుకున్నపుడు ప్రారంభంలో తాత్కాలికంగా ఆనందాన్ని ఇచ్చినప్పటికీ,తరువాతకాలంలోసరదాఅలవాటుగా, వ్యసనంగా మారుతుందన్నారు. స్నేహితుల ఒత్తిడితో డ్రగ్స్ అలవాటైతే, ప్రాణాలు కోల్పోవలసి వస్తుందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తులు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుందన్నారు. అంతేకాకుండా మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారు తమ ఆర్థిక అవసరాల కొరకు అప్పులు చేస్తూ వాటిని తీర్చేందుకు చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కి న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ జీవితాలను జైళ్ళలో గడుపు తున్నారన్నారు. నేరస్థులుగా మారిన వారిపై రౌడీ షీట్స్ తెరిచి పోలీసు నిఘా ఉంటుందని వారు ఏ ఉద్యోగంలో చేరినా విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత్ర బయటపడుతుందని, తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతార న్నారు. గంజాయి ఎంత తీవ్రమైన నేరమన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. మహిళలు, చిన్నపిల్లల భద్రతకు శక్తి టీమ్ మహిళలు మరియు చిన్నపిల్లల భద్రతకు సంబంధించి శక్తి టీమ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ టీమ్ ఆపదలో ఉన్న మహిళలకు, పిల్లలకు అండగా ఉండి వారికి తక్షణ సహాయాన్ని అందిస్తుందన్నారు. ఏదైనా ప్రమాదం లేదా వేధింపులు ఎదురైనప్పుడు శక్తి టీమ్ కి సమాచారం అందించడం ద్వారా సత్వరమే చర్యలు తీసుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ భద్రతకు, ఇతరుల భద్రతకు రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే టప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలి. ట్రాఫిక్ లైట్లను గౌరవించి, నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. నిర్ణీత వేగంతోనే వాహనాలను నడపాలన్నారు. అతి వేగం ప్రమాదకరంమని, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం చట్టరీత్యా నేరం అన్నారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌లనే ఉపయోగించాలి. మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే మీరు చదువుతో పాటు మీ భద్రత పట్ల కూడా శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో తెలియని లింక్‌లను క్లిక్ చేయవద్దు, మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు అని, మీ జీవితం ఎంతో విలువైనదన్నారు. మీరు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే మీతో పాటు మీ కుటుంబానికి సమాజానికి కూడా మంచి జరుగుతుందన్నారు. ఏ ఆపద వచ్చినా భయపడకుండా తక్షణమే మీ పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయలన్నారు. మీ భద్రతకు మేము ఎప్పుడూ ఉన్నామంటూ పేర్కొన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం వలన చాలా కుటుంబాలు, యువత నాశనమవుతున్నారన్నారు. సమాజానికి హాని కలిగించే మాదకద్రవ్యాల నియంత్రణ, నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయన్నారు. జిల్లా పోలీసుశాఖ యువతలో చైతన్యం తీసుకొనివచ్చేందుకు మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ ధృడ సంకల్పంతో పనిచేసి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా, అమ్మకం, వినియోగం గురించి ఏదైనా సమాచారం తెలిస్తే సమాచారాన్ని పోలీసువారికి అందించాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు తనవంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాశాలల విద్యాధికారి రవి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శంకర మల్లయ్య, రాయచోటి ట్రాఫిక్ సిఐ, విశ్వనాథరెడ్డి, ఎస్ఐలు లోకేష్, వెంకటేష్, గాయత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యం.ప్రకాష్, ప్రతిభ కళాశాల కరస్పాండెంట్ ఏ.శివ గంగిరెడ్డి, రాజు విద్యాసంస్థల ప్రధాన ఉపాధ్యాయులు వై.గంగన్న, వివిధ కళాశాలల అధ్యాపకులు, జిల్లాలోని శక్తి టీం సభ్యులు, పోలీసు సిబ్బంది, వివిధ కళాశాలల ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విశ్వం విద్యార్థులకు ప్రపంచస్థాయి టెక్నాలజీ అందించేందుకు అడుగులు

– ఐబీఎం ఏఐ బూట్ క్యాంపుతో పలు అంశాలపై అవగాహన



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థులకు ప్రపంచస్థాయి టెక్నాలజీ నైపుణ్యాలు అందించేందుకు కీలకమైన అడుగు పడింది.ఐబీఎం స్కిల్ బిల్డ్ ఫర్ హైయెర్ ఎడ్యుకేషన్ ఎడునెట్ ఫౌండేషన్ సహాయంతో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్,డేటా సైన్స్ వంటి అనేక రంగాలలో ప్రాక్టికల్ అనుభవం కల్పించే విద్యా మోడల్స్ అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇప్పటి వరకు కలలోనే ఉన్న టెక్నాలజీ ఇప్పుడు తరగతి గదులలో ఐబీఎం వాట్సన్ స్టూడియో మరియు ఐబీఎం క్లౌడ్ ఆధారంగా రూపొందించిన ప్రాజెక్ట్స్ బేస్డ్ కోర్సులు విద్యార్థులనునేటిపరిశ్రమల అవ సరాలకు సిద్ధంగా తీర్చిదిద్దుతాయని ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ తెలియజేశారు.ఎడునెట్ ఫౌండేషన్ ప్రతినిధి హరినారాయణ మాట్లాడుతూ ఈ స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు ఒక సమగ్ర క్లౌడ్ ఆధారిత ఫ్లాట్ ఫాంపై నైపుణ్యం సాధించి,వారు పరిశ్రమలలో వాడే టూల్స్ ను నేర్చుకోవడం ద్వారా తక్షణ ఉద్యోగ అవకాశాలకు పొందుతారని తెలియజేశారు.విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి మాట్లా డుతూ ప్రగతిశీల గ్రామీణ విద్య పరిపాటి కోసం గ్లోబల్ టెక్ సౌకర్యాలు ఇప్పుడు మా విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు నేరుగా అందుబాటులో వస్తున్నాయని, ఐబీఎంతో కలిసి విద్యార్థులకు బోధన చేయడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును స్వయంగా నిర్మించుకునే దిశగా విద్యార్థులు ముందడుగు వేస్తున్నారని తెలియ జేశారు.ఇది కేవలంటెక్‌విద్యా కాదు గ్రామీణ యువతకు గ్లోబల్ అవకాశాలు అందించే అభ్యుదయ ప్రణాళిక అని విశ్వం విద్యాసంస్థల అధిపతి ఎం.ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.స్కిల్ బిల్ ప్రోగ్రాం నేరుగా విద్యా ప్రణాళికలతో కలిసిపోతుంది.విద్యార్థులు తక్కువ ఖర్చుతో అధునాతన టెక్నాలజీపై ప్రావీణ్యం పొందే అవకాశం పొందుతారని కొనియాడారు.

## బాధితునికి సిఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఎమ్మెల్యే, ముక్కా వరలక్ష్మమ్మ

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ వెంగమరాజు పొడులో హస్తి సుబ్బా రామ రాజు కి 43 వేల తొమ్మిది వందల అరవై ఒకటి రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ బాధితుని స్వగృహమునకు వెళ్లి పరామర్శించి, చెక్కును అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా ఉండేలా మేము కృషి చేస్తున్నాము.ఈ చెక్కులు ఆ కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని వారికి ఆసరాగా నిలుస్తాయని వారు అన్నారు. సమాజంలో వైద్యం వసతి లేక బడుగు బలహీన వర్గానికి చెందిన ప్రజలు ఇబ్బంది పడకూడదన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ సహాయం అందిస్తోందని.అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సహాయం అందేలా మేము కృషి చేస్తాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పని చేశారు...ఫలితం ఎక్కడ?

మూగజీవాలకు నీరు ఎక్కడ? - ఉపయోగం లేని పనులు ఎందుకు?



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** పనిచేశారు, బిల్లులు పొందారు అయితే ఆ పని ఎందుకు చేశారో ఆ ఫలితం కనిపించకపోతే ప్రభుత్వ ఆశయాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా అర్ధమవుతుంది. పశువుల దాహం తీర్చేందుకు తొట్లు నిర్మించి అందులో నీళ్లు లేకపోతే మరి లక్షల రూపాయలతో నిర్మించిన తొట్లు ఎవరికి ఉపయోగమని ప్రశ్నిస్తున్నారు. వీటిని పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఇద్దరు మత్తులో ఉండడంతో కాంట్రాక్టర్లకు బిల్లులు వచ్చుయేమో కాదనిపశువులకుమాత్రం గుక్కెడు నీరు దొరకడం లేదు.వీరబల్లి మండలంలో వేసవి కాలం దృష్ట్యా మూగ జీవాల దాహర్తి కోసం పశువులు నీటి తొట్టెలను ఉపాధి హామీ పథకం కింద పూర్తి చేసి దాదాపు మూడు నెలలు రోజుల పైనే అవుతుంది. మూగ జీవాల దాహర్తి కోసం ఏర్పాటు చేసిన నీటి తోట్టెలలో నీరు లేవని ప్రజలు అధికారులకు పిర్యాదు చెయ్యగా మొక్కుబడిగా ఊరిలో ఒక ఫంక్షన్‌లో మిగిలిన నీటిని తీసుకు వచ్చి దానిలో నీరు పోశారు. నీరు త్రాగడానికి తొట్టెల వద్దకు వచ్చిన మూగ జీవాలు తొట్టెలో నీరు అందకపోవడంతో వెను తిరిగి వెళ్లిపోతున్నాయి. వీటి నిర్మాణం అధికార పార్టీ నాయకులు కాంట్రాక్టులు కావడంతో వారి కనుసన్నలలో బిల్లులు మాత్రం మంజూరు చేయించుంచుకున్నారు. సంభందిత అధికారులు కనీసం క్యాటిల్ షెడ్‌వద్దకు వచ్చి పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవు.మరి ఎందుకు నిర్మించారో వీటి వల్ల ఉపయోగం ఏమిటో అధికారులకే తెలియాలి.ఇప్పటికైనా ఉన్నత అధికారులుస్పందించిచర్యలుతీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏపియాదవ కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన సుబ్బరాయుడు



**నందలూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ను నందలూరు మండల యాదవ సంఘం నేత తాడి సుబ్బరాయుడుమర్యాదపూర్వకంగాకలవడంజరిగింది. అయన్ను శాలువాతో ఘనంగాసత్కరించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి భవిష్యత్తులో యాదవులకు అన్ని స్థానాల్లో సముచిత స్థానం కల్పించాలన ఈ సందర్భంగా వారికి తెలిపారు

## తహశీల్దార్ కార్యాలయానికి జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**కేవి పల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లలో భాగంగా రీ సర్వే జరుగుతున్న తీరు, పిజిఆర్ఎస్ లోవచ్చినఫిర్యాదులు, వెబ్ లాండ్ సవరణల కొరకు పంపిన ప్రతిపా దనలపై విచారణ జరిపారు. పిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించే విధంగాచర్యలుతీసుకోవాలనిఎమ్మార్వో బి నరేంద్ర కుమార్ ని ఆదేశించారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా బోధన జరగాలి

**– ఉపాధ్యాయులకు డిఇఓ డాక్టర్ సుబ్రమణ్యం సూచనలు**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని గ్రీన్ వ్యాలీ పాఠశాలలో జరుగుతున్న పది జిల్లాల కేజీబీవీ టీచర్ల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్లు సామాజిక బాధ్యత వహించి విద్యార్థులలో సామాజిక స్పృహ కల్పించాల్సిందిగా కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో స్ఫూర్తి రగల్చాలన్నారు. సామాజికాం శాల పట్ల విద్యార్థులకు ఉత్తమఅవగాహనకల్పించటంద్వారావారినిపోటీప్రపంచంలో ముందుంచగల మన్నారు. కస్తూరి బా పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న పేద బాలికలను దత్తత తీసుకుని వారి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయినుల మీదఉందనిపేర్కొన్నారు. ఈకార్యక్రమంలోకెజీబీవీరాష్ట్రడిప్యూటీ డైరెక్టరుసి. దేవరాజు,సమగ్రశిక్షకమ్యూనిటీమొబలైజేషన్ అధికారి కరుణాకర్, సమగ్ర శిక్ష పూర్వసెక్టోరల్‌ఆఫీసర్‌పఠాన్‌మహమ్మద్‌ఖాన్,వెండర్‌చంద్రశేఖర్ రెడ్డి,గ్రీన్ వ్యాలీ విద్యాసంస్థ ఛైర్మెన్ నాగరాజు,డైరెక్టరు రంగా రెడ్డి,అడ్మిన్ దివాకర్, రిసోర్స్ పర్సన్లు,10 జిల్లాల నుండి హాజరైన ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



## జిల్లా సర్వజన బోధనాసుపత్రిని ప్రక్షాళన చేయండి

**– ప్రజలను దోపిడీ చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోండి – సబ్ కలెక్టరుకు బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ వినతి**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వైద్యం పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్న ప్రవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని వైద్యులు మరియు వైద్య సదుపాయాలు లేక చికిత్సకు కరువైన మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్షాళన చేపట్టాలని బహుజన యువసేన బీవైస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో చాలా ప్రవేట్ మరియు కార్పొరేట్ ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రులను నిర్వహిస్తూ వైద్యం పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై చాలా సార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏమాత్రం చర్యలు తీసుకోలేదని,సంబంధిత అధికారులు ప్రైవేట్ ఆస్పత్రి వారితో కుమ్మక్కై ప్రజలను దోపిడీ చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ప్రవేట్ ఆసుపత్రుల్లో ఇలా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే చిన్న,పెద్ద వ్యాధి అని లేకుండా చాలావరకు వ్యాధులకు సంబంధిత డాక్టర్లు లేరని,సంబంధించిన ఎక్విప్మెంట్ సదుపాయాలు లేవని ప్రవేట్ ఆసుపత్రి వారితో కుమ్మక్కై ప్రవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు లేదా తిరుపతి, బెంగళూరు వంటి నగరాలకు రెఫర్ చేస్తున్నారన్నారు. జిల్లా ఆసుపత్రి అయిన మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సమయంలో సరైన చికిత్స అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని పునీత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క వైద్యులు లేక చికిత్స కరువైన ప్రభుత్వ ఆసుపత్రిలో జోరుగా అసాంఘిక కార్యకలాపాలు జరగడం చాలా బాధాకరమని,ఈ సమస్యపై రెండు వారాల క్రితం జిల్లా కలెక్టరుకి ఫిర్యాదు చేయగా కలెక్టర్ సబ్ కలెక్టరుకి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్స్పెక్షన్ నిర్వహించి చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారన్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల ప్రాణాలను వారి బాధ్యత అని గుర్తు తెచ్చుకొని,ఆ బాధ్యతను తీసుకొని వెంటనే సమస్యలపై చర్యలు తీసుకోవాలని పునీత్ విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు హరికృష్ణ, జిలాని బాష,శశి కుమార్, వినయ్, నిజాం,శశి, సాయికిరణ్, సంతోష్, కుమార్,బాలకృష్ణ,శ్రీనివాసులు,జగదీష్,శ్రీనాథ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతతో రైతులకు తప్పని ఇబ్బందులు

**– రైతు భరోసా కేంద్రాలలో ఖాళీ యూరియాభర్తీ ఎప్పుడు – యూరియాకోసం ఎదురుచూస్తున్న రైతన్నలు**

**చిట్వేలి మేజర్ న్యూస్ :** రైతులను వెంటాడుతున్న యూరియా కొరత చిట్వేలి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు యూరియా కోసం ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. మంగళవారం, పలు ప్రాంతాలలోని రైతులు సచివాలయ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి తిరిగి స్టాక్ లేదని చేతులెత్తేస్తున్నారని యూరియా కొరత ఎంత ప్రభావం చూపిస్తుందో చెప్పలేని పరిస్థితిని రైతులు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. అధిక ధరలకు బయట అమ్ముతున్నారన్న మాటలు రైతుల నోట గుప్పుమంటున్నాయి. ప్రభుత్వం అందించే ధరకు సమయానికి యూరియా సమకూరితే ప్రస్తుతం బొప్పాయి ,రైతుకు ఎంతో దోహదపడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన రైతు భరోసా కేంద్రాల్లో యూరియా లేకపోవడం బయట విక్రయించే దుకాణాలలో ఫుల్లుగా స్టాక్ ఉండడం ఇది ఎక్కడి చోద్యమని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆయా సచివాలయ ప్రాంతాలలో యూరియా అందుబాటులో




ఉంటే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఈ విషయంపై చిట్వేలి మండలంలో జరుగుతున్న యూరియా కొరత సంబంధించిన విషయాలపై అధికారులు ఈ పక్క వచ్చి చూసిన వారేలేరనిరైతులువాపోతున్నారు. ఈ ఏడాది పలు పంటలవలనరైతులుపలురకాల నష్టపోయారు. కనీసంయూరియాకొరతపశుగ్రాసానికికూడా ఇబ్బందికరంగామారిందనిపశువులరైతులు అంటున్నారు.

**యూరియా కొరత ఉంది త్వరలో అందుబాటులోకి వస్తుంది : వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్**

సచివాలయాల పరిధిలో ఉన్న కొన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఏరియా కొరత రావడంలో కాస్త రైతులు ఇబ్బంది పడుతున్నారని యూరియా కోసం డీడీలు పంపించి ఉన్నామని త్వరలో సంబంధిత సచివాలయాల పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు పది రోజుల లోపు యూరియా సమకూర్చి రైతులకు ఇబ్బందులు కలగకుండా సహకరిస్తామని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ వెల్లడించారు.

## వార్డులలో విస్తృతంగా సుపరిపాలన తొలిఅడుగు

**– హాజరైన టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 33,34,35 వార్డులలో ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం హాజరయ్యారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు,మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా సూచనల మేరకు 34వ వార్డు అధ్యకురాలు భాగ్యలక్ష్మి,రామిశెట్టి రెడ్డి కేశవ,సురేష్,బూత్ ఇన్చార్జిలు బొమ్మిశెట్టి సురేంద్ర,కృష్ణమూర్తి,రామ సుబ్బయ్య,చంద్రమోహన్,ముదిమడుగు రామూర్తి, అమరనాథ్, అరుణ,ప్రసాద్,భానుల నేతృత్వంలో





సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ఏడాది అద్భుతంగా సాగిందనిఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలఅమలుతోప్రతిఇంటఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే షాజ హాన్ బాషా సారథ్యంలోనియోజ కవర్గం అన్ని విధాల పథంలో నడుస్తోందన్నారు. పట్టణంలోమౌలిక సదుపాయాలు కల్పనకు ఆయన అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలు అన్ని ధులుమంజూరుచేస్తున్నారని కొనియాడారు. అలాగే వార్డులో ఉన్నటు వంటి కరెంటుపోల్స్, నీటిసమస్యలు,డ్రైనేజీ కాలు వలు, సీసీరోడ్లసమస్యలు ప్రజల ద్వారా తెలుసుకొని ఎమ్మెల్యేసహకారంతో వాటినిసత్వరమేపరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీలోని కుటుంబ సాధికారసారథులు(కేఎస్ఎస్),వార్డులోని తెలుగు దేశంనాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రజలను మోసం చేస్తున్న కూటమి సర్కార్

**– బాబు ష్యూరిటి – మోసం గ్యారంటీ వైకాపా నాయకుల వెల్లడి**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** హామీల అమలులో కూటమి సర్కార్ ప్రజలను మోసం చేస్తోందని వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బి.కొత్తకోట మండలంలోని తుమ్మన గుట్ట,గొల్లపల్లి, కోటఊరు, బండావారి పల్లిలో బాబు ష్యూరిటి – మోసం గ్యారంటీ కార్యక్రమంనిర్వహించారు.చంద్రబాబుఇందులో భాగంగా మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ పత్రాన్ని అందజేస్తూ మోసపు హామీల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజలకు ఇచ్చిన హామీల మీద చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్నివర్గాలని మోసం చేసిందని ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల కన్నా ఎక్కువే ఇస్తామని ప్రగల్బాలు పలికారన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తామన్న చంద్రబాబు వారిని నట్టేట ముంచారన్నారు. మహిళలకు అనేక పథకాల పేర్లు పెట్టి చేతులెత్తేశారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 15/-వేలు ఇస్తామన్న చంద్రబాబుఅమలుసాధ్యం కాదంటున్న మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు.కూటమి నాయకులు ఇది మంచిప్రభుత్వంఅంటూమీముందుకు వస్తున్నారని,వారిని నిలదీయాలన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన వైయస్సార్ సిపి పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి,పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ .చిన్నికృష్ణ,వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ,సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు ,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈనెల 31 ఆఖరు తేదీ

**– బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి – నాణ్యమైన బోధన,ఉత్తమ ఫలితాలే తమ లక్ష్యమని వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరడానికి ఈ నెల 31వ తేదీ ఆఖరనికళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అడ్మిషన్ పొందని పదవ తరగతి పాసైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.టెన్త్ క్లాస్ డ్రాప్ అవుట్స్‌గా మిగలరాదని ప్రతి ఒక్కరూ ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరి విద్యను కొనసాగిస్తూ తల్లికి వందనం పొందాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆశయ సాధనకు ప్రతి అధ్యాపకుడు ప్రతి కళాశాల ఉద్యోగి పని చేయాలన్నారు.ఈ రెండు రోజులలో మదనపల్లి అంతా ఒక సర్వేని నిర్వహించి టెన్త్ క్లాస్ పాసైన డ్రాప్ ఔట్లను గుర్తించి కళాశాలలో చేరేటట్లు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.గత సంవత్సరంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రెండవ సంవత్సర విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా అద్భుత ఫలితాలు సాధించారని చెప్పారు.1000 మార్కులకు గాను




982 మార్కులు బైపిసిలో సాధించగా, బైపీసీ, ఎంపీసీ,హెచ్ఈసి గ్రూపులలో కూడా 900కుపైగా మార్కులు సాధించడం జరిగిందని వివరించారు. ఒకేషనల్ విభాగంలో బాలికల కళాశాల విద్యార్థులు 900 వందలకు పైగా మార్కులు సాధించారన్నారు.మొదటి సంవత్సరంలో ఎంపీసీ లో 449,456 హెచ్చీసీలో 478,సీఈసీలో 434, బైపిసిలో 421 మార్కులు సాధించడం జరిగిందని స్పష్టం చేశారు.ఈ సంవత్సరం మా కళాశాలలో 290 మంది విద్యార్థులు చేరడం జరిగిందని,గత సంవత్సరం కంటే ఎక్కువ మంది కళాశాలలో చేరారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కళాశాలలో పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వడం జరుగుతున్నదన్నారు.ఎంసెట్నీట్,ఈసెట్,ఐఐటి వంటి ఎగ్జామినేషన్లకు శిక్షణ ఇవ్వబడుతుం దని,వారాంతపు టెస్టులు,అసైన్మెంట్లు నిర్వ హించడం జరుగుతుందని వెల్లడించారు. కళాశా లలో మధ్యాహ్న భోజనము,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుబుక్కులు,ఉచిత రికార్డులు అందజేయడం జరిగిందని,అన్ని విభాగాలలో లెక్చరర్లు పూర్తిస్థాయిలో వున్నారని,అన్ని సబ్జెక్టులకు మంచి బోధన జరుగుతున్నదని చెప్పారు.కావున తల్లిదండ్రులుకళాశాలనుసందర్శించి,సౌకర్యాలను గుర్తించి బోధనా సదుపాయాలను తెలుసుకుని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తమ పిల్లల్ని చేర్చాలనికోరారు.ప్రభుత్వబాలికలజూని యర్ కళాశాలలోక్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు ,గేమ్స్అండ్ స్పోర్ట్స్‌లో శిక్షణ, ఎన్ఎస్ఎస్, స్కాట్స్ అండ్ గైడ్స్ వంటి ప్రత్యేక విభాగాల ద్వారా సామాజికఅవగాహనకార్యక్రమాలు ఉంటాయన్నారు.

# లులూ కంపెనీకి అప్పనంగా భూములు అప్పగించడం తగదు

**– ఎక్కువ మొత్తంలో బిడ్ వేసే వారికే భూములు కేటాయించాలి – మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** టెండర్లు పిలిచి ఎవరైతే ఎక్కువ మొత్తానికి బిడ్ వేస్తారో వారికే ప్రభుత్వం భూ కేటాయింపు చేయాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైజాగ్,విజయవాడలో దుబాయ్ సంస్థ లులూ గ్రూప్ భారీ మాల్ ఏర్పాటు చేసేందుకు సిద్దమవుతోందని,తక్కువ ధరలకు కేటాయించిన భూములపై కూటమి ప్రభుత్వ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో విశాఖలో మాల్ ఏర్పాటు కోసం లులూ గ్రూప్ కు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం భారీగా భూమి కేటాయించగా ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందనే విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు విశాఖతోపాటు లులూ మాల్ ఏర్పాటు కోసం విజయవాడ నడిబొడ్డున రూ.400 కోట్ల విలువైన స్థలం కేటాయింపు ప్రతిపాదనను తప్పుబట్టారు.ఒకవైపు కక్షసాధింపులు,మరోవైపు ప్రభుత్వ భూములను బినామీలకు కారుచౌకగా



అప్పగించి,తద్వారా జేబులు నింపుకునేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.విశాఖలో వాల్తేరు హార్బర్‌పార్కు వద్ద ఆర్కే బీచ్ ఎదురుగా ఉన్న అత్యంత ఖరీదైన 13.74 ఎకరాలు 99 సంవత్సరాలకు లీజుకు ఇస్తూ ఉత్తర్వులు, మొదటి మూడు సంవత్సరాలు ఎటువంటి లీజు లేకుండా నిర్మాణం పూర్తయిన తర్వాత నుంచి లీజు వసూలు,అడుగుకు నెలకు రూ.1.50 చొప్పున ఏడాదికి రూ.4.51 కోట్లు ప్రభుత్వానికి లులు అద్దె చెల్లిస్తుందని ప్రభుత్వం నిర్ణయించడాన్ని తప్పపట్టారు.విజయవాడలో లులుపై ప్రభుత్వం మరింత ప్రేమ కనబరిచిందన్నారు.రూ.156 కోట్ల పెట్టుబడి కోసం ఏకంగా రూ.600 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టేసింది.విజయవాడ నడిబొడ్డున పాత బస్టాండుగా పిలుచుకునే గవర్నరుపేట డిపోకు చెందిన 4.15 ఎకరాల భూమిని లులూ చేతిలో పెట్టింది.కేవలం రూ.156 కోట్ల పెట్టుబడితో 2.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీం3 విధానంలో ఈ షాపింగ్ మాల్‌ను లులూ అభివృద్ధి చేయనుంది.ఇందుకుగాను 99 సంవత్సరాల కాల పరిమితికి లీజు విధానంలో ఈ భూమిని లులుకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని,అది కూడా ప్రతీ పదేళ్లకు కేవలం 10 శాతం మాత్రమేఅద్దెపెంపులోఎవరికి లాభమని ప్రశ్నించారు. ఒక కార్పొరేట్ సంస్థకు అంత విలువైన ప్రభుత్వ స్థలాలు కట్టబెట్టాలన్న నిర్ణయంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వం మరో అతిపెద్ద అవినీతి పర్వానికి తెర లేపిందన్నారు.అసలు ఒక కార్పొరేట్ సూపర్‌మార్కెట్‌సంస్థకుప్రభుత్వం విలువైన స్థలాలు కట్టబెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబంలో సంక్షేమం

**– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,కొండామర్రిపల్లి పంచాయతీ,వికలాంగుల కాలనీలో సుపరిపాలన తొలి కార్యక్రమం జరిగింది.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగాహాజరుకాగా స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఏడాది కాలంగా ప్రజలకు చేసిన మంచి పనులను, అర్హులైన వారికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కొరారు.అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సంక్షేమ పథకాలు అందుతున్నది లేనిది అరా తీశారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సంబదిత అధికారులను అదేశించారు. వికలాంగుల కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యతనిస్తామన్నారు.అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామనిచెప్పారు.దీనిపైస్థానికప్రజలుస్పందిస్తూ సమస్యలు పరిష్కరించిన శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా వికలాంగులు కాలనీ చెందిన షేక్ ఇర్ఫాన్ బాషాకు రూ.లక్షా 65 వేలు, భూదేవికి35వేల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జయరాం యాదవ్,వెంకటరమణ యాదవ్,సూదీళ్ల సుధాకర్,నవీన్ చౌదరి టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ అవేర్నెస్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సిఐ హేమ సుందర్ రావు**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని మంగళ వారం చిట్వేల్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ బాలికల హైస్కూల్ , జూనియర్ కళాశాలలో విద్యార్థినిలతో సిఐ హేమ సుందర్ రావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు రోడ్డు ప్రమాదాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని , అదేవిధంగా సైబర్ క్రైమ్ అవేర్నెస్ పై అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. విద్యార్థినిలకు యు టీజింగ్ పై అవగాహన కల్పించారు. విద్యార్థినులు శ్రద్ధగా చదువుకోవడమే కాకుండా జాగ్రత్త తీసుకోవాలని,అవి ఖచ్చితంగా పాటించాలని ఆయన విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు.

# పోలింగ్ బూత్ లను పరిశీలించిన తహసిల్దార్

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని అరవపల్లె నందు ఉన్న జిల్లా పరిషత్ క్రీడా మైదానం ఆవరణలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో 94,95 పోలింగ్ బూత్ లను మంగళ వారం తహసిల్దార్ పరిశీలించారు. రాబోవు ఎన్నికల కు పంచాయతీ లో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అదనంగా మరొక బూత్ ఏర్పాటు అవసం ఉండవచ్చు అని ఆలోచనతో పరిలించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సుశీల్ కుమార్, వి ఆర్ ఓలుగంగాధర్,సుబ్బరాయయ్య,నవీన్,సచివాలయంసర్వేయర్‌లు పాల్గొన్నారు.



